క్లుప్తంగా

వేపాడలో నేత్ర వైద్యశిబిరం



నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ రత్నం

వేపాడ: మండల కేంద్రం వేపాడలోని పాలకేంద్రం వద్ద శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ రత్నం 62 మందికి నేత్ర పరీక్షలు చేసి 30మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. శిబిరం సమన్వయకర్త జోగారావు మాట్లాడుతూ శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారిని బస్సులో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్ చేయించి, కళ్లద్దాలు అందిస్తామని తెలిపారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గోపాలరావు

లక్కవరపుకోట: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ ఆర్.గోపాలరావు అన్నారు. ఎన్నికల కోడ్‌పై మండ లంలోని దాసుళ్లపాలెం గ్రామస్తులకు ఆదివారం రాత్రి అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నడుచుకోవాల ని చెప్పారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్


చీపురుపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసు బృందాలు

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం చీపురుపల్లి పట్టణంలో ఎస్‌ఐ కె.కిరణ్‌కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ప్రశాంత ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ప్రజల్లో పంపించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని ఎస్‌ఐ చెప్పారు. ఎలాంటి వివాదాలు లేకుం డా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి గొడవలు, వివాదాల కు దిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండియన్ రైల్వే బెటాలియన్ ఫోర్స్ 60 మంది పాల్గొన్నారు.

వేపాడ మండలంలో..


వేపాడ: గుడివాడలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ఎస్‌ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది

వేపాడ: మండలంలోని గుడివాడ, దబ్బిరాజుపేట గ్రామాల్లో వల్లంపూడి ఎస్‌ఐ రాజేష్ నేతృత్వంలో ఆదివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వ హించారు. ఈనెల 13న ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రజలంతా సహకరించాలని కోరారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది 50 మంది పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన


ఆర్‌ఓ సూర్యకళకు సూచనలు చేస్తున్న ఎన్నికల అధికారి హనీష్ చాబ్రా

గజపతినగరం రూరల్: నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఎన్నికల పరిశీ లకులు హనీష్ చాబ్రా ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 12వ తేదీ ఉదయం 8 గంటలకే ఎన్నికల సిబ్బంది పంపిణీ కేంద్రాలకు చేరుకుని మధ్యాహ్నం భోజనాలు అనంతరం పోలింగ్ సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలు దేరుతారని తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఓ సూర్యకళ, తహసీల్దార్ రమేష్ ఉన్నారు.

మోసం, వంచనకు కేరాఫ్ చంద్రబాబు

- చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచేస్తాడు
- జగన్‌పాలనకు, చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకోవాలి
- సచివాలయ వ్యవస్థను తీసేస్తామని టీడీపీ నేత బోండా ఉమ అంటున్నారు
- టీడీపీ నాయకుల దుర్మార్గాలపై ప్రజలు ఆలోచన చేయాలి
- ఎన్నికల ప్రచారంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


కొరారుబిల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మోసం, దగా, వంచనకు కేరాఫ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడని, ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఆయన్ని నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచేస్తాడని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని వసాది, రావివలస, కొరారుబిల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా దిగుజా రుతాడని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా పోటీ చేశాయని, అప్పట్లో చంద్రబాబు 600కు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, తర్వాత వాటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ఏకంగా ఎన్నికల మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో కనపడకుం డా చేశారని గుర్తు చేశారు. 2024 ఎన్నికలకు సంబంధించి టీడీపీ, జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అమలు సాధ్యంకాదని గ్రహించిన బీజేపీ నాయకులు మేనిఫెస్టో కాపీలను ముట్టుకోవడానికి కూడా ఇష్టపడ లేదని, దీన్ని ప్రజలం తా గమనించాలన్నారు. 2014లో డ్వాక్రా, రైతు రుణమా ఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మోసం చేశారని, మళ్లీ అదే తరహాలో ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ మోసం చేసేందుకు చూస్తున్నాడని, ఆయన మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. సీఎం జగన్‌మో హన్‌రెడ్డి మాటమీద నిలబడే వ్యక్తి అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన సాగించారని, పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించారని చెప్పారు. నా పాల నలో మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండని చెప్పిన దమ్మున్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. కానీ చంద్రబాబు ఆ విధంగా ప్రజలను అడగలేకపోతున్నాడని ప్రశ్నించారు. ఎందు కంటే తన 14 ఏళ్ల పాలనలో చేసిన మంచి ఏమీ లేదని, ఆయనకు తెలి సిందల్లా మాయమాటలు చెప్పడం, బూటకపు హామీలను గుప్పించి ప్రజలను వంచించడమేనని ఎద్దేవా చేశారు. అమలు చేయగలిగే హామీలనే సీఎం జగన్ మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు. అధికా రంలోకి వస్తే సచివాలయ వ్యవస్థను తీసేస్తామని టీడీపీ నేత బోండా ఉమ అంటున్నాడని, ఇటువంటి దుర్మార్గపు మాటల పై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సచివాల య వ్యవస్థ వల్లే నేడు ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామా ల్లోనే అందుతున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గజపతినగరం ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థిం చారు.వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సర్పంచ్‌లు బండారు సూర్యారావు, వేమలి రమణమ్మ, ఎంపీటీసీ జాగరపు అలివేలి మంగమ్మ, నాయకులు లోకవరపు ఆదినారాయణ, నారాయణ మూర్తిరాజు తదిత రులు పాల్గొన్నారు.


వసాది గ్రామంలో పూలు జల్లి ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

పేదల ప్రగతే లక్ష్యం


రామయ్యపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి

జామి: పేదల ప్రగతి, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ అయిదేళ్లు సంక్షేమ పథకాలు అమలు చేశారని, ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగితేనే సంక్షే మం, అభివృద్ధి కొనసాగుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రామయ్యపాలెం, చింతాడ, అలమండ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ సీఎం జగన్ పాలన సాగించార ని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలను సైతం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చిన వారికే మంజూరు చేసేవారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లంచాలు, సిఫార్సులకు తావులేకుండా అర్హులకు ఇళ్ల వద్దకే పథకాలు అందాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధం గా సీఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయని తెలిపారు. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 600కు పైగా హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కిన విషయం ప్రజలు మరచిపోవద్దన్నారు. ఈసారి కూడా చంద్రబాబు మోసపూరిత మాటలు, హామీలతో ప్రజలను మోసం చేయడానికి ముందుకు వచ్చారని, ఆయన మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తారని, గడిచిన అయిదేళ్ల పాలనే అందుకు నిదర్శనమన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎస్.కోట ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, జెడ్పీటీసీ గొర్లె సరయు,ఎంపీపీ సబ్బవరపు అరుణ,మాజీ ఎంపీపీ కాకర్ల పూడి సూరిబాబురాజు,వైస్ ఎంపీపీ గేదెల వెంటకరావు,రామయ్య పాలెం,చిందాడ,అలమండ సర్పంచ్‌లు పాటూరు మణమ్మ,అప్పాన సుబ్రహ్మణ్యం, కోట పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

యాదవులకు సముచిత స్థానం


ఎమ్మెల్యే కడుబండి, విశాఖ మేయర్ వెంకటహరి రమణకుమారి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జ్ కన్నబాబు


పార్టీలో చేరిన పాత సుంకరిపాలెం గ్రామస్తులతో ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: యాదవులకు రాజకీయ పదవులు ఇచ్చి సముచితస్థానం కల్పించిన పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమేనని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జ్, ఏఐసీసీ మెంబర్, యాదవ నాయకుడు దుక్క కన్నబాబు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అర్ధన్నపాలెం గ్రామ సమీపంలో యాదవులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం నగర మేయర్ గొలగాని వెంకట హరిరమణకుమారి మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి వైఎస్సార్‌సీపీ రాజకీయంగా మంచి ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. ఇందుకు ఉదాహరణ తనకు మేయర్ పదవి కేటాయించడమేనని అన్నారు. యాదవులంతా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. దుక్క కన్నబాబు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తన వంతుకృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, ఎల్.కోట మండల వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, యాదవ నాయకులు పల్లా భీష్మ, నీలాద్రి రమణ, గొలగాని సత్యనారాయణ, కొర్రాయి రామనాయుడు, కోన ఈశ్వరరావు, బి.ముసలినాయుడు, బొబ్బిలి ఎర్నమ్మ, బంగారు నాయుడు, వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తవలస మండలం పాతసుంకరపాలెం గ్రామానికి చెందిన పలువురు కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరారు.

- కొత్తవలస మండలంలోని పాతసుంకరపాలెం నుంచి తెలుగుదేశం,జనసేన పార్టీలకు చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు.

వైఎస్సార్‌సీపీలో 70 కుటుంబాల చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: మండలంలోని ఇంగిలాపల్లి గ్రామంలో 70 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరా యి. గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లేలపు ఆదినారాయణ, పలికల రామ స్వామి, బగ్గా సూర్యనారాయణ, రావాడ రాము, శీర రామారావు, దాసరి కృష్ణ, రామస్వామి, పోలిపల్లి, గొర్లె రాము, గౌరి, కృష్ణ తదితరులకు ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ ఒమ్మిడి అప్పలనా యుడు, సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి, నాయకులు గర్భా పు శ్రీను, కొల్లి తిరుపతిరావు తదితరు లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్


చీపురుపల్లి: పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగులు

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నియోజకవర్గంలో ఆదివారం ప్రారంభమైంది.ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. చీపురుపల్లి నియోజకవర్గానికి సంబంధించి చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య ఉన్న ఎస్‌డీఎస్ అటానమస్ కళాశాల ప్రాంగణంలో శ్రీరామ్ విద్యాపీఠ్ జూనియర్ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. నియోజకవర్గంలో 1,373 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. తొలిరోజు 385 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1,373 ఓట్లలో అత్యవసర సేవల విభాగంలో ఉన్న ఉద్యోగస్తులు ఓట్లు 30 ఉన్నాయి. వారు ఈనెల 8, 9, 10 తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. తాజాగా ఎన్నికల విధులు ఉత్తర్వులు వచ్చిన ఉద్యోగులు ఆర్డర్ తీసుకుని ఫెసిలిటేషన్ కేంద్రానికి వస్తే నిబంధనలు పూర్తి చేసి ఓటు హక్కు కల్పించనున్నారు.

563 మంది...

శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆదివారం ప్రారంభమైంది. నియోజకవర్గంలో 1,845 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. వీరిలో 563 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నియోజకవర్గం పరిధిలో పనిచేస్తూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఈనెల 7వ తేదీ సాయంత్రం 5గంటలులోగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆర్‌ఓ మురళీకృష్ణ చెప్పారు.


గజపతినగరం రూరల్: ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

గజపతినగరంలో..

గజపతినగరం రూరల్: నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం ప్రారంభమయ్యింది. ఆర్‌ఓ సూర్యకళ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు

- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం: ఎన్నికల పోలింగ్‌కు కొద్దిరోజులు మాత్రమే సమయం ఉందని, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రంలో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమందికి ఈవీఎంలలో ఓటు వేసే విధానంపై అవగాహన లేకపోవచ్చని, అలాంటి ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈవీఎంలలో చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణ, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ఇద్దరి వరుస సంఖ్య మూడేనని, ఈ విషయాన్ని ఓటర్లకు స్పష్టంగా తెలియజేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు. ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏయే గుర్తింపు కార్డులు వారి వెంట తీసుకురావాలన్నది కూడా ఓటర్లకు తెలియజేయాలన్నారు. నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, వైస్ ఎంపీపీ టి.హరిబాబు, పప్పల కృష్ణమూర్తి, కందుల మల్లికార్జునరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి


పి.లింగాలవలసలో గ్రామస్తులతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: ఇంటింట సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే బొత్స అప్పనరసయ్య అన్నారు. మండలంలోని పి.లింగాలవలస, గొభ్యాం, ఇంగిలాపల్లి, గడబవలస గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన పథకాలు ఇంటింటికీ అందాయని అన్నారు. సీఎం జగన్ తీసుకువచ్చిన గ్రామసచివాలయ, వలంటీర్ వ్యవస్థ, విద్య, వైద్య రంగాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు వెలశాయన్నారు. సుపరిపాలన కొనసాగాలంటే ఈనెల13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తు కే వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కొత్తల తవుడు, వంగపండు లక్ష్మునాయుడు, బమ్మిడి అప్పనాయుడు, గర్భాపు శ్రీను,లెంక సత్తిబాబు,మజ్జిశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ప్రచార హోరు

ఊరూరా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ఆ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గజపతినగరం,చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స అప్పలనరసయ్య, బొత్స సత్యనారాయణ, కడబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖ ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మికి మద్దతుగా ఆదివారం పలుగ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. గత టీడీపీ పాలనకు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తేడా గమనించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. - సాక్షి నెట్‌వర్క్


లక్కవరపుకోట: ఎల్.కోటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి


గుర్ల: గుర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు


కొత్తవలస: కుమ్మరిబంజరిలో ప్రచారం చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు,వెంకటరావు


కొత్తవలస : కొత్తవలసలో ఇంటింట ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, తదితరులు


చీపురుపల్లి: కొత్తగవిడివీధిలో ఇంటింట ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు


వేపాడ: అరిగిపాలెంలో నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న నాయకులు,కార్యకర్తలు


బొండపల్లి: గరుడుబిల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంనాయుడు


శృంగవరపుకోట: సన్యాసయ్యపాలెంలో ప్రచారం చేస్తున్న యువనాయకుడు సుధీర్


గంట్యాడ: సభలో మాట్లాడుతున్న బొత్స సాయిగురునాయుడు

చేసిన అభివృద్ధిని వివరించండి

బొండపల్లి: ఎన్నికల పోలింగ్‌కు కొద్దిరోజులు మాత్రమే సమయం ఉందని, నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ వెళ్లి ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం,అభివృద్ధిని వివరించాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు సూచించారు. మండలంలోని గరుడుబిల్లి గ్రామంలో మండల నాయకులు, బూత్ కమిటీసభ్యులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో 'జగన్ కోసం మేము సిద్ధం' కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఐప్యాక్ టీమ్ ప్రతినిధి బాబా, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి రఘు, పాల్గొన్నారు.